క్లుప్తంగా

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

తుంగతుర్తి : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తుంగతుర్తి గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అరుణ ఆదివారం తెలిపారు. 2024–25లో పదోతరగతిలో ఉత్తీర్ణత పొందిన బాలికలకు 16న ఉదయం 11.00 గంటలకు గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (బాలుర) మిర్యాలగూడ (అవంతిపురం)లో కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు, ఈ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థినులకు బదిలీ ధ్రువీకరణ పత్రం, పదోతరగతిలో సాధించిన మార్కుల మెమో, స్టడీ కండక్ట్ సర్టిఫికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్, 3కలర్ ఫొటోలు, రెండు జతల జీరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు.

బాలభవన్‌లో మాతృదినోత్సవం


సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సభ్యులు

సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని బాలభవన్‌లో మాతృదినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యుడు, కవి హమీద్‌ఖాన్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు వెన్న కవిత, డెంటల్ డాక్టర్ అశోక్ హాజరై నటరాజ్ స్వామి విగ్రహానికి, సరస్వతి మాత చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. నిష్ణాతులైన గురువులు వున్న బాలభవన్‌లో శిక్షణ అందరూ నేర్చుకోవాలని, సంస్కృతి సంప్రదాయాలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా మెజేషియన్ శ్రీకాంత్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణరెడ్డి, సిబ్బంది దాసరి ఎల్లయ్య, సత్యనారాయణసింగ్, ఉమ, అనిల్, సాయి, వీరయ్య, పద్మ, పేరెంట్స్ ఉన్నారు.

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురంలో గల అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయాసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీర హనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, గిరి, లక్ష్మయ్య, అర్చకులు భీంపాండే, మోనుపాండే, శ్రీరాంపాండే భక్తులు ఉన్నారు.

ఎప్‌సెట్ ఫలితాల్లో ఒకేషనల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట టౌన్ : ప్రభుత్వం ఆదివారం వెలువరించిన ఎప్‌సెట్ ఫలితాల్లో శ్రీలక్ష్మీవెంకటసాయి ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల కరస్పాండెంట్ కారింగుల బాలగౌడ్ ఆదివారం తెలిపారు. కళాశాలకు చెందిన గుగులోతు అక్షయ 20,769ర్యాంకు, మల్లెల అమర్‌నాథ్ 23106ర్యాంకు, బొమ్మిశెట్టి మానస 25029 ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా కళాశాలకు చెందిన 23మంది విద్యార్థులు 20769 నుంచి 46895 వరకు ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్మన్ కారింగుల విజయలక్ష్మి, ప్రిన్సిపల్ స్వాతి అభినందించారు.

నేటి నుంచి కనకదుర్గ, తుల్జాభవాని ఉత్సవాలు

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం తండాలో నేటి నుంచి రెండు రోజులపాటు కనకదుర్గ, తుల్జాభవాని దేవతల ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాలకు సంబంధించి ఆలయాలను ముస్తాబు చేశారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రమావత్ లాలునాయక్, సీనియానాయక్, నరేష్, అంజుల తెలిపారు.

ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానం

తండాలో సోమ, మంగళవారాలలో జరిగే దుర్గాభవాని, తుల్జాభవాని దేవతల ఉత్సవాలకు హాజరు కావాలని సంత్ సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అర్వపల్లిలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యంకు గవ్వల పటేడలను వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు లాలునాయక్, భీముడు, రమేష్, లక్ష్మణ్, సతీష్, సురేష్ పాల్గొన్నారు.

చేతిపంపులకు మరమ్మతులేవీ?

- ఏళ్ల తరబడి నిధులు కేటాయించని ప్రభుత్వం
- రిపేరు చేయించేందుకు గ్రామ అధికారుల వెనకడుగు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


చేతి పంపుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

పెన్‌పహాడ్ : ప్రజల దాహార్తి తీర్చేందుకు గత ప్రభుత్వాలు నీటి లభ్యత ఉన్న చోట గ్రామాల్లో చేతి పంపులను ఏర్పాటు చేశారు. వాటి ద్వారా కొంత మేరకు గ్రామాల్లో ప్రజల దాహార్తి తీరింది. చేతిపంపు ఏర్పాటు సమయంలో పలువురికి పంపుల మరమ్మతులపై శిక్షణ ఇప్పించారు. వారు ఎక్కడ మరమ్మతులకు గురైతే అక్కడికి వెళ్లి వెంటనే రిపేర్ చేయించి వినియోగంలోకి తీసుకువచ్చేవారు. అలా గ్రామాల్లో నీటి సమస్య తీరేది. ప్రస్తుతం ఇంటింటికీ నల్లాలు రావడంతో పాటు నీటి లభ్యత పెరగడంతో వాటిని వినియోగించేవారు లేకుండా పోయారు. ప్రస్తుత వేసవిలో పలు గ్రామాలు నీటి కొరతతో ఇబ్బందులు పడుతుండడంతో ఏళ్లుగా మరమ్మతులకు గురైన చేతిపంపులకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకువస్తే దాహార్తి తీరుతుందని పల్లె ప్రజలు కోరుతున్నారు. మండలంలో సుమారు 330చేతి పంపులు ఉన్నాయి. అందులో 290 చేతి పంపులను ప్రజలు వినియోగించుకుంటున్నారు. మిగతావి నిరుపయోగంగా ఉన్నాయి. ఎండలు పెరుగుతుండడంతో చాలా గ్రామాల్లో తాగునీటి కొరత ఏర్పడింది. దీంతో ప్రజలు నిత్యావసరాలకు, పశువులకు నీరు పెట్టేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

మరమ్మతులకు నిధులు కరువు..

పంచాయతీల పాలకవర్గం 2024 ఫిబ్రవరి నాటికి ముగియడంతో అప్పటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు తమ సొంత డబ్బులు పెట్టి ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. ఇప్పుడు చేతి పంపులు మరమ్మతులు చేయాలంటే ఒక్కొక్క దానికి రూ.10వేల వరకు ఖర్చు కానుంది. తాము సొంత డబ్బులతో మరమ్మతులు చేయించినా అధికారులు బిల్లులు ఇవ్వరని పనులు చేయడానికి గ్రామాధికారులు ఆసక్తి చూపించడం లేదు. ఇకపోతే ప్రత్యేక అధికారులు అసలు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకొని చేతి పంపుల మరమ్మతులకు నిధులు మంజూరు చేసి వినియోగంలోకి తీసుకువచ్చి దాహార్తిని తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయించి తాగునీరు అందిస్తున్నాం



మండలంలో అవసరమైన చోట చేతి పంపుల మరమ్మతులు చేయించి తాగునీరు అందిస్తున్నాం. చేతిపంపుల మరమ్మతులకు ప్రత్యేక నిధులేమి రాలేదు. పంచాయతీ నిధుల నుంచే మరమ్మతులు చేయించి వినియోగించుకోవాల్సి ఉంటుంది.

– శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ప్రతి విద్యార్థి యోగా తప్పకుండా నేర్చుకోవాలి


తాళ్లగడ్డ (సూర్యాపేట) : యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : ప్రతి విద్యార్థి చదువుతో పాటు యోగా నేర్చుకోవాలని బ్రాహ్మణ సమాజం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టికోల పూర్ణచందర్‌రావు అన్నారు. పట్టణంలోని బ్రాహ్మణ కల్యాణ మండపంలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థులకు 18రోజులుగా ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆదివారం ఈ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు సైనస్, ఆస్తమా, ఆయాసం వంటి జబ్బులతో బాధపడుతున్నారని, వారికి యోగా ద్వారా శ్వాసకు సంబంధించిన ప్రాణాయామాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి మీపిల్లలు యోగా నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. యోగా ఆత్మవిశ్వాసంతో పాటు గౌరవాన్ని పెంచుతుందన్నారు. కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, దివ్యరెడ్డి, సుజాత, ధనలక్ష్మి, మమత, రమ్య పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

అర్వపల్లి : ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సూర్యాపేట హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ సెంటర్ ఇన్‌చార్జ్ ఎం.వెంకటరంగారావు అన్నారు. ఆదివారం అర్వపల్లిలోని ధ్యాన శిక్షణ కేంద్రంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్‌ల ఆధ్వర్యంలో ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అభ్యాసీలు వనం రమేష్, మేకల సత్యనారాయణ, మనుబోతుల వీరయ్య, రాగి అనిల్, దురుసోజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

సూర్యాపేట అర్బన్ : ఐక్య పోరాటాలతోనే కార్మికుల హక్కులను సాధించుకోగలుగుతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని గౌతమి డిగ్రీ కళాశాలలో ఆర్టీసీ డిపో అధ్యక్షుడు గుండు రమేష్ అధ్యక్షతన జరిగిన స్టాఫ్ – వర్కర్స్ ఫెడరేషన్ డిపో మహాసభకు హాజరై మాట్లాడారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు మాట్లాడారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, భైరు శ్రీకంఠం తదితరులు పాల్గొన్నారు.

డిపో నూతన కమిటీ ఎన్నిక..

డిపో అధ్యక్ష, కార్యదర్శులుగా దేగల రవి, ఉప్పు లక్ష్మయ్య, కోశాధికారిగా వేల్పుల వెంకన్న, ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కేవీ రెడ్డి, శంకరయ్య, శ్రీనివాస్, యల్లయ్య, వీరస్వామి, ప్రవీన్, మర్యాద వెంకన్న, ఉపాధ్యక్షులుగా యాకమ్మ, యాదగిరి, సైదులు, రంగు వెంకన్న, బర్పటి వెంకన్న, నాగమల్లు, కమిటీ సభ్యులుగా చైతన్య, ఎలేంద్ర, వీరసోములు, పిచ్చయ్య సురేష్ ఎన్నికయ్యారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ

నాగారం : వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ ఎం.ఐలయ్య హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనాదారులకు లైసెన్స్ ఉపయోగంపై అవగాహన కల్పించి మాట్లాడారు. రోడ్డు భద్రత, నియమాలు, వాహన చట్టాల నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు తప్పని సరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన, మద్యం సేవించి వాహనం నడిపి వారిపై కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన నిబంధనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేస్తూ ఒక్కసారి పట్టుబడితే అతడికి 25 సంవత్సరాల వయసు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదని, అలాగే గరిష్టంగా రూ.25 వేలు జరిమానా విధించడంతో పాటు జైలు శిక్ష పడుతుందన్నారు. అనంతరం వాహన చట్టాలు, రోడ్డు భద్రత, ప్రభుత్వం అమలులోకి తెచ్చిన కొత్త నిబంధనలు, జరిమానా, శిక్షలు, వాహన యజమానులపై చర్యలు తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ


మజ్జిగ పంపిణీ చేస్తున్న రాపర్తి శ్రీనివాస్‌గౌడ్

భానుపురి(సూర్యాపేట) : మదర్స్ డే సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని పాత బస్టాండ్ ఎదురుగా రాపర్తి నాగమ్మ ఫౌండేషన్ రాపర్తి బేబీ స్టూడియో ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్, లక్ష్మీదుర్గ ఫోటో స్టూడియో అధినేత రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో రాపర్తి మన్సూర్‌గౌడ్, మాందాస్ అభిరామ్, సాయిరాం, చరణ్, నందిని, కుటుంబ సభ్యులు ఉన్నారు.

సభను విజయవంతం చేయాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ శతజయంతి సభను విజయవంతం చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న అన్నారు. ఆదివారం మండ పరిధిలోని ఏపూరులలో ఓంకార్ శతజయంతి మహాసభకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆవిరే అప్పయ్య, సానబోయిన సుధాకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగ, లింగయ్య, సీపీఎం గ్రామ కార్యదర్శి సానబోయిన ఉపేందర్, నూకల గిరిప్రసాద్‌రెడ్డి, ఎరుకల నాగరాజు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

తుంగతుర్తి : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, గ్రామప్రజలు, యువత క్షణం మత్తు కోసం జీవితాలు కోల్పోవద్దని కమ్యూనిటీ ఎడ్యుకేటర్ పి.భవాని అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల– వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ (మిషన్ పరివర్తన్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సమాజం అభివృద్ధిలో యువత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉండి సమాజం అభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నారసింహుడి జయంతి వేడుకలు

- పూజల్లో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి


హోమంలో పాల్గొన్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, కుటుంబీకులు, నాయకులు

అర్వపల్లి: అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ఆదివారం స్వామివారి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. వేడుకలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై పూజలు చేశారు. ఆలయంలో 108 కలశాలతో అభిషేకం, హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి, దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు, బ్లాక్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, చామల అనిల్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్తలు జె.సోమయ్య, ఎ.సోమయ్య అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, అనంద్‌దీక్షితులు, రామకృష్ణ చక్రవర్తి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుదర్శన నారసింహ హోమం


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీసుదర్శన నారసింహ హోమాన్ని నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఆలయంలో ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నేడు స్వామివారి కల్యాణం..

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 7గంటలకు శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు అర్చకులు వేణుగోపాలాచార్యులు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని వారు కోరారు.

భారత సైన్యానికి మద్దతుగా విద్యార్థుల ర్యాలీ


సూర్యాపేట అర్బన్ : ర్యాలీ నిర్వహిస్తున్న కరాటే విద్యార్థులు

సూర్యాపేట అర్బన్ : భారత్– పాక్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధానికి, భారత సైన్యానికి మద్దతుగా, అలాగే యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్‌కు నివాళులర్పిస్తూ ఆదివారం పట్టణంలో సుమన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ సీనియర్ కరాటే మాస్టర్ జేవీ రమణ (చిన్న) మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా షీ టీం ఎస్‌ఐ నీలిమ, కరాటే మాస్టర్లు ఆర్ సంతోష్, సాయికిరణ్, రిషి, శ్రీమన్నారాయణ, నిఖిల్, గీతిక చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో ..

తిరుమలగిరి : పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన మురళీనాయక్ మృతి పట్ల సంత్ సేవాలాల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మున్సిపల్ కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. దేశం కోసం వీరమరణం పొందిన మురళీనాయక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, సేవాలాల్ కమిటీ గౌరవ అధ్యక్షుడు ధరావతు జుమ్మిలాల్ నాయక్, అధ్యక్షుడు బానోతు రాములునాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు కిష్టునాయక్, మాజీ కౌన్సిలర్ భాస్కర్‌నాయక్, ఉపాధ్యక్షుడు కుమార్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, నాయకులు ధరావత్ రామోజీ పాల్గొన్నారు.

వీరజవాన్ మురళీనాయక్‌కు నివాళులు

నాగారం : దేశ రక్షణలో ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళీనాయక్‌కు మండల పరిధిలోని పేరబోయినగూడెం గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల నాయకులు తీగుళ్ల ప్రశాంత్ మాట్లాడారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరులను దేశం గుర్తించుకుంటుందని, వారి త్యాగం వృథాకాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉప్పుల రాంమూర్తి, దొడ్డి ప్రేమయ్య, వేల్పుల మార్క్, కడారి సత్తయ్య, సురేష్, పేరబోయిన సంతోష్, ఉప్పుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న సేవాలాల్ కమిటీ నాయకులు


నాగారం : కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


తుంగతుర్తి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


ఆత్మకూర్ (ఎస్) : కందగట్ల పాఠశాలలో..


పెన్‌పహాడ్ : అనంతారం పాఠశాలలో..

తుంగతుర్తి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 1989–1990సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 35ఏళ్ల తర్వాత కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు పాఠాలు చెప్పిన గురువులను మెమొంటోలు అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆనాటి గురువులు వెంకట్‌రెడ్డి, ఆకారపు రాములు, ఓరుగంటి అంతయ్య, పూర్వ విద్యార్థులు గుండగాని రాములుగౌడ్, గుండగాని వెంకన్న, బీరపూల నారాయణ, పెండెం గణేష్, పెండెం వెంకన్న, బొంకూరి శ్యాంసుందర్, రేగటి వెంకన్న, వెంకన్న, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మల్లయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండలం పరిధిలోని కందగట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2005–06సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ గురువులను ఘనంగా సన్మానించారు. ఆటపాటలతో నాటి పాఠశాల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, సోమయ్య, వెంకీ, రోజా, విద్యార్థులు నాగరాజు, నరేష్, జానీ, శంకర్, కవిరాజు, స్వప్న, ఉమా, స్వరూప పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని అనంతారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1997–98 విద్యా సంవత్సరంలో పదోతరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 27ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకున్న వారు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందపడ్డారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల రవాణా ఖర్చులకు రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.మల్లారెడ్డి, పూర్వ ఉపాధ్యాయులు ఒంటెద్దు వెంకట్‌రెడ్డి, రాజేందర్, విక్టర్ జోబు, బైరెడ్డి వేమారెడ్డి, మల్గిరెడ్డి రాఘవరెడ్డి, పూర్వ విద్యార్థులు ఎం.స్వాతి, బోళ్ల రమేష్, షేక్.హుస్సేన్, మట్టారెడ్డి, విజయలక్ష్మి, కొండా మల్సూర్‌గౌడ్, మొగిలిచర్ల రవి పాల్గొన్నారు.

సిబిల్ స్కోర్‌తో ఎంపిక విధానం సరికాదు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఇప్పుడు సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం దారుణమన్నారు. వెంటనే ఈ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సత్యంగౌడ్, మల్లయ్యగౌడ్, అంజయ్యగౌడ్, మారయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లగడ్డ (సూర్యాపేట) : రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులను సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామనే నిబంధనను ఎత్తివేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రూ.6వేల కోట్లతో 5లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించిందన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

అర్వపల్లి : ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి చెరుకు యాకలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా స్థానికంగా సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29చట్టాలను తొలగించి 4 లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు సీఐటీయూలో చేరారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు భాస్కరమ్మ, ధనమ్మ, రాధ, విజయలక్ష్మి, లింగమ్మ, పరమేశ్వరి, ప్రభావతి, యశోద, సరస్వతి, సవిత, శివరంజని, సునిత తదితరులు పాల్గొన్నారు.

రంగయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

సూర్యాపేట అర్బన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రాచకొండ రంగయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంవీఎన్ భవన్‌లో సీపీఎం నాయకుడు రాచకొండ రంగయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, దండ వెంకటరెడ్డి, వీరబోయిన రవి, మద్దెల జ్యోతి పాల్గొన్నారు.